విద్యాసాగర్

# విశాఖా... నా విశాఖా...!

ఎమెస్కో

## ఇందులో...


మనకు ఇప్పుడేం కావాలి? - *విద్యాసాగర్* 5

తెలుగు జాతి సజీవ కవి విద్యాసాగర్ - *కత్తి పద్మారావు* 7

సుఖ దుఃఖాల స్వర్గం 15

విశాఖా... నా... విశాఖా! 21

అశోక వనానికి దారి

గత వైభవాల కోమలి

ఊహల రైలుకు బోగీలెన్ని?

సంద్రమా! నేస్తమా!

జాలరిపేట

పోరాటంలో నిండుకుండ

నా కలంలో సిరా

తూర్పు కనుమలు

నా కెరికేటి ఉంతాది...

శ్రమైక జీవన సౌందర్య వాటిక

ఆయుధ సేద్యం

అల్లూరికి ఈ ఊరికి...

శ్రీ విశాఖ శ్రీశ్రీ విశాఖ

జ్ఞాపకం పువ్వు

ఇది రేలా... రేలా... - *నగ్నముని* 97

ఊహల రైలుకు - *శివారెడ్డి* 114

విశాఖ వృక్షానికి పూచిన నీటి పువ్వు - *శిలాలోలిత* 120

విశాఖ ప్రేమికునికి ప్రేమలేఖ - *శిఖామణి* 122

అభిప్రాయాలు 124

కృతజ్ఞతలు 134

# సుఖ దుఃఖాల స్వర్గం

వెదురుపొదలో చందమామలా
వడిగాపారే ఏటిమలుపులా
పున్నమి రోజున తుఫానులా
కీకారణ్యాన కాలిదారిలా
సుందరమైన
వైరుధ్యాలకు మారు పేరైన
చీకటి వెలుగుల పాలపుంతలో
సుఖదుఃఖాల స్వర్గంలో
నేనో కొన్నేళ్ళకు పైగా ఉన్నాను
నీళ్ళెన్ని కలిసినా పాలుపాలే
కాకుంటే నీళ్ళపాలు.

మనసారా ప్రేమించీ
ఆ మాటే చెప్పేందుకు తెగజడిసే కుర్రాళ్ళా
కురిసీ కురవని వర్షం మోస్తూ
రోజంతా తలపైనే తారాడే మబ్బులు
మాటల్లో లేకున్నా
మనసు తెలిసి కలిసి నడిచే ప్రేయసిలా
నిండారా పరచుకున్న చెట్లూ
ప్రభాత వేళను
మంచుముత్యాల తివాసి చేసే
పచ్చిక బయళ్ళు

చిన్నప్పట్నుంచీ కలిసి పెరిగినా
పట్నం ఆశలు పై బడగానే
ఇన్‌స్టంట్ లైఫ్‌కు ఎగబడిపోయే
నేస్తం తీరు అర్థంకాక
అయోమయంలో పడిపోతున్న
చక్కటి అమ్మాయ్ మనస్సులాగా
నిన్నటిదాకా ఊటీ, సిమ్లా
అంతలోనే
ఉక్కపోతలో బిగించివేసే వేసవి పగళ్ళు

పచ్చల గనిలా
చుట్టుపక్కలా ఎదిగిన చెట్లూ
తారాడే మబ్బుల మనసు తీగలకు
ఉయ్యాలూగే నెమళ్ళలాగా గిరిశిఖరాలు
ఇది స్వర్గంలో పెంకుటిళ్ళు
చుట్టుపక్కలా డాబాగార్డెన్స్